క్లుప్తంగా

నేడు అమ్మవార్లకు శాకంబరి అలంకరణ

అన్నవరం: ఆషాఢ పౌర్ణమి (వ్యాస పౌర్ణమి)ని పురస్కరించుకుని గురువారం రత్నగిరిపై పలు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రత్నగిరి దుర్గామాతలు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లు శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. కూరగాయలు, పండ్లతో అమ్మవార్లకు విశేష అలంకరణ చేయనున్నారు. అన్నవరం గ్రామ దేవతలు నేరేళ్లమ్మ, మరిడమ్మ వార్లు కూడా శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి వరకు ఈ అలంకరణలో అమ్మవార్లు దర్శనమిస్తారు. సత్యదేవుని ఆలయం వద్ద ఆకుకూరలతో చేసిన కదంబ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తారు.

నేడు వనదుర్గ అమ్మవారికి ప్రత్యంగిర హోమం

ఆషాఢ పౌర్ణిమి సందర్భంగా వనదుర్గ అమ్మవారికి ప్రత్యంగిర హోమం నిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే రత్నగిరిపై వ్యాసమహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

డీఆర్‌డీఏ, వెలుగు ఏపీఎంగా శ్రీనివాసరావు



ప్రత్తిపాడు రూరల్: మండల డీఆర్‌డీఏ, వెలుగు ఏపీఎంగా గిడిజాల శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా లక్కవరపుపాడులో ఏపీఎంగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఏపీఎంగా పనిచేసిన సన్యాసిరావు బదిలీపై తాళ్లరేవు వెళ్లారు. ఆయన స్థానంలో కిర్లంపూడి నుంచి బదిలీపై వచ్చిన వై.వెంకట్ ఇన్‌చార్జ్ ఏపీఎంగా ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఏపీఎం శ్రీనివాసరావుకు సీసీలు టి.శ్రీనివాసరావు, వై.శ్రీనివాసు, ఎన్.నూకరత్నం, అకౌంటెంట్ జి.నాగేశ్వరరావు, వీఓఏలు తదితరులు స్వాగతం పలికారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ సేవలు

కోటనందూరు: స్థానిక నాన్‌భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు బుధవారం ఫిజియోథెరపీ సేవలందించారు. ఫిజియోథెరపిస్టు టీఎస్ఎస్ సోమేశ్వరరావు దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా వారితో వ్యాయామాలు చేయించారు. పిల్లలతో రోజూ చేయించాల్సిన వ్యాయామాలు, ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్ల నియామకం

కిర్లంపూడి: మండలంలోని కిర్లంపూడి, వీరవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సొసైటీ)కు నూతన చైర్మన్లను ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కిర్లంపూడి సొసైటీ చైర్మన్‌గా కుర్ల వెంకట రమణ మూర్తి (చినబాబు), వీరవరం సొసైటీ చైర్మన్‌గా తోట సతీష్‌కుమార్(గాంధీ)లను నియమించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సొసైటీ చైర్మన్లుగా బాధ్యతలు అప్పగించిన టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు తోట నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

డీడీఓ తనిఖీలు

గండేపల్లి: మండలంలోని నీలాద్రిరావుపేటలో డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీఓ) ఎం.శ్యామల బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తడి, పొడి చెత్త సేకరణ, వాటర్ ట్యాంక్ ఇన్‌లైన్ క్లోరినేషన్ నిర్వహణ, రోజువారి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్, ఎంపీడీఓ కె.చంద్రరావు, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ పీవీఎస్ రామనాథ్, పంచాయతీ కార్యదర్శి బాలు వీరేంద్ర ఉన్నారు.

ఉద్యానశాఖ అధికారిగా దివ్యశ్రీ



ప్రత్తిపాడు రూరల్: ప్రత్తిపాడు ఉద్యానశాఖ అధికారిగా దివ్యశ్రీ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె అనపర్తి నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఉద్యానశాఖ అధికారిగా పని చేసిన శ్రీవల్లీ జగ్గంపేటకు బదిలీ అయ్యారు. కాగా దివ్యశ్రీ శంఖవరం ఉద్యానశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నాను. బాధ్యతలు చేపట్టిన దివ్యశ్రీని ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

నూతన వంగడాలపై దృష్టి సారించాలి

తుని: మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన వంగడాల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు జీవీ పద్మశ్రీ సూచించారు. తుని మండలం జగన్నాథగిరిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏవో అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యవేక్షణాధికారిగా హాజరైన పద్మశ్రీ మాట్లాడుతూ వరిలో నారుమడి యాజమాన్యం, నూతన రకాలు, ఎరువుల యాజమాన్యం, కౌలు కార్డులు తదితర అంశాలపై మహిళా రైతులకు అవగాహన కల్పించారు. బీటీఎం బాబూరావు, ఏఈవో దైవ ప్రసాద్, వీఏఏ బంగార్రాజు, మహిళలు పాల్గొన్నారు.

బొర్రంపాలెంలో..

గండేపల్లి: మండలంలోని బొర్రంపాలెంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్టు ఏఓ ఆర్.శ్రీరామ్ తెలిపారు. రైతులకు ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

12న వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

- పోస్టర్‌ను ఆవిష్కరించిన కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు
- విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు



యర్రవరంలో విస్తృతస్థాయి సమావేశం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

ఏలేశ్వరం: బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ఈ నెల 12న నిర్వహించే వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. కిర్లంపూడిలోని పార్టీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం ఇంటి వద్ద ఈ నెల 12న విస్తృత సమావేశం నిర్వహించనున్నారు. కాగా బుధవారం మండలంలోని యర్రవరంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఇంటివద్ద పార్టీ శ్రేణులతో కో ఆర్డినేటర్ గిరిబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు షూరిటీ ఇస్తే మోసం గ్యారెంటీ అనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ శ్రేణులంతా హాజరుకావాలన్నారు. తొలుత విస్తృత స్థాయి సమావేశం పోస్టర్‌ను ముద్రగడ గిరిబాబు ఆవిష్కరించారు. అనంతరం ఏలేశ్వరంలో పలు బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, ఎంపీపీ గోళ్ల కాంతిసుధాకర్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవిందు, మండల కన్వీనర్లు గొల్లపల్లి సురేష్, రామిశెట్టి బుల్లి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు, జిల్లా కార్యచరణ కార్యదర్శి సామంతుల సూర్యకుమార్, జువ్విన వీర్రాజు, బీవి దేవి, తదితరులు పాల్గొన్నారు.

తోట రాంజీని విమర్శించే స్థాయి మీకు లేదు

- టీడీపీ అధికారి ప్రతినిధిపై ధ్వజమెత్తిన వైఎస్సార్ సీపీ నాయకులు
- జగ్గంపేటలో విలేకరుల సమావేశం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

జగ్గంపేట: వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీపై కిర్లంపూడి మండల టీడీపీ అధికారి ప్రతినిధి విమర్శలు చేయడంపై నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు రావుల గణేష్‌రాజా తదితరులు బుధవారం జగ్గంపేటలోని పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. టీడీపీ అధికారి ప్రతినిధి బొదిరెడ్డి సుబ్బారావు చేస్తున్న అవినీతిని బాగోతాలను, టీడీపీ నేతలు చేస్తున్న దారుణాలు ఎత్తి చూపారు. తమ యువనేత తోట శ్రీరాంజీని విమర్శించే స్థాయి బొదిరెడ్డి సుబ్బారావుకు లేదన్నారు. ఏలేరు కాలువలో ఇసుకను సుబ్బారావు దోచుకుంటున్నారని విమర్శించారు. ఏలేరు కాలువను తన స్వార్థం కోసం అస్తవ్యస్తంగా మారుస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని జగ్గంపేట మండలంలో టీడీపీ నేతలు చేస్తున్న అవినీతి అంతా ఇంతా కాదన్నారు. రామవరం, మామిడాడ, భావవరం ప్రాంతాల్లో విలువైన మట్టిని దోచుకుంటున్నారన్నారు. కోడిపందేలు, పేకాట శిబిరాలు పెట్టి కోట్లు సంపాదిస్తున్నారని, ఇవేవీ బొదిరెడ్డికి కనిపించటం లేదా ? అని ప్రశ్నించారు. తమ నేతపై తప్పుడు విమర్శలు చేస్తే టీడీపీ నేతల బాగోతాలు బయట పెడతామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు రామకుర్తి రామచంద్ర మూర్తి, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, నియోజవర్గ నేతలు, కురుటూరి వీర్రాజు, గుర్రం మహాలక్ష్మి, జగ్గంపేట పట్టణ అధ్యక్షుడు కాపారాపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

గోకవరం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ అడుగులు వేస్తుంది. దీనిలో భాగంగా పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కమిటీలను నియమించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం, జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీల్లో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం ఇస్తూ 24 మందికి బాధ్యతలు అప్పగించారు. మండలాల వారీగా గోకవరం మండల వైఎస్సార్ సీపీ వైస్ ప్రెసిడెంట్లుగా తుమ్మల శివాజీ, కూరాకుల సుమాంగళి, జనరల్ సెక్రటరీలుగా పేరాపు సత్యనారాయణ, బదిరెడ్డి అప్పన్నదొర, కొల్లం సంపత్‌కుమార్, సేనాపతి త్రిమూర్తులు, సెక్రటరీలుగా సత్యవరపు వెంకటరత్నగుప్త, సీతా దుర్గబాబు, బొడ్డపాటి వీరచంద్రం, ముజూరి వీరవెంకటశివరావు, జాజుల వెంకటరామగౌరి మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నేదూరి గోపిభాస్కర్, తుమ్మలపల్లి గంగాధరం, లింగపల్లి కృష్ణ, చిట్నూడి వెంకట పద్మరాజు, కొవ్వాడ అన్నవరం, ఒమ్మి కృష్ణ, పిల్లా అప్పారావు, తుపాకుల నాగేశ్వరరావు, అడారి సుబ్రహ్మణ్యం, గంటి పోసయ్య, వడిసాల నాగు, ఇనకోటి సూర్యరావు ఉన్నారు. కిర్లంపూడి మండల కమిటీలో వైస్ ప్రెసిడెంట్లుగా పాముల సూర్య వెంకట సత్యనారాయణ, మక్కా లక్ష్మీపార్వతి, జనరల్ సెక్రటరీలుగా తోట వెంకట రమణమూర్తి, అడబాల నాగరాజు, అడారి మనేశ్వరరావు, మామిడి కొండరాముడు, సెక్రటరీలు పాటంశెట్టి వెంకటేశ్వరరావు, అరిశ సత్యనారాయణ, అసపు వీరభద్రరావు, పాముల వీరబాబు, పెదిరెడ్డి లక్ష్మణ్, ఎగ్జికూటివ్ మెంబర్లగా గండికోట చిన్న అప్పారావు, తుమ్మల వీరబ్బాయి, గరగా పెద్దకాపు, కాలపురెడ్డి వీరవెంకట సత్యనారాయణ, నంది గోవిందు, దొడ్డిపట్ల నరేంద్ర కుమార్, వాతడ వీరభద్రరావు, పంది వీరవెంకట సత్యనారాయణ, గెంజి చంద్రశేఖర్, అడబాల శ్రీనివాస్, చిత్ర నాగేశ్వరరావు, మోర్త తాతారావు, మలిశెట్టి సూర్యచక్రలను నియమించారు. జగ్గంపేట మండల కమిటీలో వైస్‌ప్రెసిడెంట్లుగా వానసి సుబ్రహ్మణ్యం, బూమడి గణపతిరావు, జనరల్ సెక్రటరీలు సప్పా రఘునాదబాబు, నక్కా శ్రీను, అబ్బిరెడ్డి వీరబాబు, అప్పారి నాగేశ్వరరావు, సెక్రటరీలు మడగాల గంగాధర్, తిర్రి రాజు, ఫైలా చైతన్య, కూనిశెట్టి నాగలక్ష్మి, నక్కరాజు వీరబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అడ్డాల సుబ్బారావు, బచ్చల యేసుబాబు, మేడిశెట్టి సింహాచలం, పల్లపటి రాజు, పినిశెట్టి లోవబాబు, బొడ్డేటి శ్రీను, గంజి వెంకట రమణ, గోపి అప్పన్న, సింగరాల దుర్గప్రసాద్, నక్కా నాగార్జున, అప్పన్న నాగేశ్వరరావు, జగతం మణిదీపు, పినపర్తి నాగేషులను నియమించారు. గండేపల్లి మండల కమిటీలో వైస్ ప్రెసిడెంట్లుగా కండిరెల్లి కామేశ్వరరావు, బూర అబ్బులు, జనరల్ సెక్రటరీలుగా అడబాల వీర వెంకట రమణ, శ్రీమంతుల కిశోర్, మలిరెడ్డి పాపారావు, మంగిన రమేష్, సెక్రటరీలు శీలం చిన్నారావు, కర్రి కృష్ణ, బత్తుల ఎస్ఎస్ కుమార్, బుద్ధరాజు వెంకటపతి రాజు, గొల్లవిల్లి సత్తిబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నక్కా చిన్నశ్రీను, గంధం లాజోర్, పలచర్ల వెంకన్న చౌదరి, తెలగరెడ్డి భాస్కరరావు, నేతల శ్రీను, బలిరెడ్డి శ్రీను, చందల్ల వీరబ్రాహ్మం, కట్టా వీవీ సత్యనారాయణ, అడబాల వీఎస్‌సీ ప్రసాద్, కలారి రాజబాబు, రౌతు వీవీ సత్యనారాయణ, పలమూరి గోవిందరాజు, సుంకవిల్లి సత్యసాయిబాబులను నియమించారు.

రాజకీయ ఒత్తిడితోనే చెక్ పవర్ రద్దు

ప్రత్తిపాడు రూరల్: పంచాయతీలో జరిగిన అవినీతికి సూత్రధారి టీడీపీనేత పంచాది వీరబాబు, పాత్రధారి అప్పట్లో పని చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి బంక శ్రీనివాసులేనని పోతులూరు గ్రామ సర్పంచ్ బోండు రాంబాబు తెలిపారు. మండలంలోని పోతులూరులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామానికి చెందిన పంచాది వీరబాబు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ఉంటారని, తాను దళిత సర్పంచ్ కావడంతో రాజకీయ కక్ష సాధింపులో భాగంగా చెక్ పవర్‌ను రద్దు చేయించారని ఆరోపించారు. పంచాయతీలో రూ.38 లక్షల అవినీతి జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారన్నారు. కాగా డీపీఓ పంపిన నోటీసులో తప్పులు ఉన్నాయని, గత నెల వరకూ పని చేసిన కార్యదర్శి నాగమణి ఖర్చు చేసింది రూ.2,97,970 కాగా నోటీసులో రూ.3,66,630గా చూపినట్లు అమె సంజాయిషీలో పొందుపర్చినట్లు తెలిపారు. షోకాజ్ నోటీసుకు తాను మరో పది రోజుల్లో పూర్తి సంజాయిషీ ఇస్తానని లిఖిత పూర్వకంగా కోరినట్లు చెప్పారు. కాగా గడువుకు ముందే రాజకీయ ఒత్తిళ్లతో తన చెక్ పవర్ రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అన్ని భాషల్లో ప్రావీణ్యం పొందాలి

గండేపల్లి: అన్ని భాషల్లో ప్రావీణ్యం పొందాలని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో జపాన్ స్వాతంత్ర్య వేడుకలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. జపాన్ భాష, సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. జెంకిన్స్ జపాన్ సీనియర్ ప్రతినిధి టాకాకో ఇమామురా, జెంకిన్స్ ఇండియా ప్రతినిధి ప్రియాంక సర్కార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ



పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇస్తున్న ఎంపీడీవో సాయి నవీన్

తుని: గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాలని తుని ఎంపీడీఓ కె.సాయినవీన్ సూచించారు. తుని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పంచాయతీల పురోగతి సూచిక వెర్షన్ 2.0పై ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సమగ్ర ప్రణాళికలో ఉండాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో జి.మరిడయ్య పాల్గొన్నారు.

తొండంగి: పంచాయతీల అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్‌పై పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందికి బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల గ్రేడ్–1 నుంచి గ్రేడ్–5 కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్–2.0 అంశంపై ఎంపీడీఓ రాజేశ్వరరావు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీల పురోగతిపై శిక్షణ

గండేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ కె.చంద్రరావు, ఇన్‌చార్జ్ డిప్యూడీ ఎంపీడీఓ ఎస్.రామ్‌నాథ్, టీఓటీలు వీవీ శిరీష, ఎ.తరంగిణి, కె.రఘురాం తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న అవార్డు గ్రహీతకు సన్మానం



సేవారత్న అవార్డు గ్రహీత దొరబాబును సన్మానిస్తున్న మురళీకృష్ణంరాజు

ప్రత్తిపాడు రూరల్: ధర్మవరం గ్రామానికి చెందిన రాయుడు దొరబాబు ప్రతిష్టాత్మక సేవారత్న అవార్డు పొందడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని ధర్మవరంలోని ఆయన స్వగృహంలో బుధవారం సేవారత్న అవార్డు గ్రహీత రాయుడు దొరబాబును మురళీరాజు చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మురళీరాజు మాట్లాడుతూ అయ్యప్పస్వామి పూజల్లో దొరబాబు అందించిన సేవలను అంతర్జాతీయ సాంస్కృతి పరిశోధన విశ్వవిద్యాలయం తమిళనాడు నిర్వాహకులు, రియాల్టీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించి సేవా రత్న అవార్డును అందజేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు ముదునూరి సీతారామరాజు, బొల్లు సీతారామరాజు, నానిపల్లి చంటి, కిల్లాడి బాబ్జి, జువ్వల సత్యనారాయణ, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరావు, బొల్లు రాజబాబు, మచర్ల దాసు, మాచర్ల రాజు, కోన బాబ్జి, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, పోకనాటి శేషయ్య, దొడ్డిపట్ల కృష్ణ, గుమ్మిడి రామకృష్ణ, కుప్పిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



ప్రత్తిపాడు మినర్వా వద్ద రోడ్డు డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు

ప్రత్తిపాడు రూరల్: పదహారో నంబర్ జాతీయ రహదారిపై ప్రత్తిపాడు మినర్వా కళాశాల వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరావు కారు ధ్వంసమైంది. కమిషనర్ ప్రాణాలతో సురక్షితంగా బయటపడగా, విద్యార్థులకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ తన డ్రైవర్ నాగేశ్వరరావుతో ఏలేశ్వరం నుంచి కత్తిపూడి వైపు కారులో బయలుదేరారు. ప్రత్తిపాడు మినర్వా విద్యా సంస్థల వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న లారీ కారును ఢీకొట్టింది. కారు ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది. కారులో ప్రయాణిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు, డ్రైవర్ నాగేశ్వరరావు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. కారును డివైడర్ వైపు ఈడ్చుకుపోవడంతో డివైడర్ రక్షణ కవచం, స్తంభాలు ధ్వంసమయ్యాయి. కారును కుడి వైపు కాకుండా ఎడమ వైపు లారీ ఈడ్చుకుపోయి ఉంటే అప్పుడే కళాశాల నుంచి బయటకు వచ్చిన సుమారు 20 మంది విద్యార్థులు ప్రమాదానికి గురయ్యేవారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం నుంచి బయటపడిన కమిషనర్ వెంకటేశ్వరరావును వైఎస్సార్ సీపీ నేత బదిరెడ్డి గోవింద్, స్థానిక వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను పరామర్శించి సహాయక చర్యలు చేపట్టారు.

ప్రజల హృదయాల్లో రాజన్న పదిలం

వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు మురళీకృష్ణంరాజు



ధర్మవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మురళీకృష్ణంరాజు

ప్రత్తిపాడు రూరల్: తెలుగు ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని ధర్మవరంలోని ఆయన స్వగృహంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. 250 మంది పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజా సంక్షేమానికి ఆయన మారు పేరుగా నిలిచారన్నారు. ఆయన పాలనలో అందించిన సేవలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ముదునూరి సీతారామరాజు, బొల్లు సీతారామరాజు, నానిపల్లి చంటి, కిల్లాడి బాబ్జి, జువ్వల సత్యనారాయణ, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరావు, బొల్లు రాజబాబు, మచర్ల దాసు, మాచర్ల రాజు, కోన బాబ్జి, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, పోకనాటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

'సూర్యఘర్'ను సద్వినియోగం చేసుకోవాలి

గోకవరం: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ కె.తిలక్ సూచించారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో విద్యుత్ సమస్యలను ఏఈ వైవీఎస్ సుబ్రహ్మణ్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కరించాలన్నారు. డ్యామేజీ కండక్టర్లను గుర్తించి రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. గృహ వినియోగదారులకు 3 కిలో వాట్ల సామర్థ్యం ఉంటే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ ఇస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈఈ నటరాజన్, డిప్యూటీ ఈఈ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మికులు

- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం
- గ్రామాల్లో ర్యాలీలు, మానవహారాలు
- లేబర్ కోడ్‌లు రద్దు చేయాలంటూ నినాదాలు



గండేపల్లిలో హైవేపై రాస్తారోకో నిర్వహిస్తున్న కార్మికులు



తునిలో నిరసన తెలుపుతున్న ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు

ఏలేశ్వరం: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ పట్టణంలో బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిగా ర్యాలీ చేశారు. స్థానిక బాలాజీ చౌక్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను కేంద్రం రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్‌లతో కార్మికులు తీవ్రనష్టపోయారని, లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేయాలన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు. వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోటనందూరు: సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, తాపి మేస్త్రి, ఆటోడ్రైవర్లు తదితర సంఘాల ప్రతినిధులు కదం తొక్కారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపి తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ చేశారు. అక్కడ మానవహారంగా ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ పద్మ పాల్గొన్నారు.

తుని: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాలు నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. తుని పట్టణంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యోగులు గళమెత్తారు. సీఐటీయూ, ఎల్ఐసీ, రైల్వే, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, వీఏవోలు, భవన నిర్మాణ కార్మికులు, రవాణా, మున్సిపల్ వర్కర్స్ తదితర యూనియన్ల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తుని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, ధనలక్ష్మి, ఎల్ఐసీ నాయకులు సత్యనారాయణ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు భవానీ, శాంతికుమారి, సాహిద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రౌతులపూడి: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కార్మికులు బుధవారం ఆందోళన చేశారు. స్థానిక పెట్రోల్ బంకు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ నరేష్‌కు అందజేశారు. అంగన్‌వాడీ ప్రతినిధులు రత్నకుమారి, సత్యవేణి, రాజేశ్వరి, గనిలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, తాపీమేస్త్రి సంఘ ప్రతినిధులు సత్యనారాయణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నష్టం కలిగించే చర్యలు విడనాడాలి

గండేపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నష్టం కలిగించే చర్యలను విడనాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరుబండి చంద్రవతి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరారు. గండేపల్లిలో హైవేపై మానవహారంగా ఏర్పడి నినాదాలతో రాస్తారోకో నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. భవన నిర్మాణ కార్మికులు మార్ని లక్ష్మి చౌదరి శ్రీను, పి.తాతారావు, బళ్ల అప్పారావు, టి.వీరబాబు, చెల్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సార్వత్రిక సమ్మె నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమ్మెకు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వీరబాబు సంఘీభావం తెలిపారు. కార్మిక సంఘాల నేతలు సీహెచ్ రత్నం, మూరా శుభారత్నం, అనంతలక్ష్మి, హసీనా, ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల ధర్నా

తొండంగి: సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని, ఐసీడీఎస్‌కు కేటాయించే నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

వామపక్షాలు నిరసన ప్రదర్శన

ప్రత్తిపాడు రూరల్: సార్వత్రిక సమ్మెలో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్తిపాడులో నిరసన ప్రదర్శన, ర్యాలీలు చేపట్టారు. సీఐటీయూ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ శ్రేణులు వేర్వేరుగా ఆందోళనలు చేశారు. ప్రత్తిపాడు ఆర్టీసీ కాంప్లెక్స్, అల్లూరి సీతారామరాజు సెంటర్ మీదుగా పాత తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు.

జగ్గంపేట: కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె మండలంలో విజయవంతమైంది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద యూటీఎఫ్, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.